పక్షి మధురమైన పలుకులు పలుకుతూ ఆనందాన్ని కలిగిస్తుంటుంది. థాయిలాండ్ ప్రజల పక్షుల ప్రేమను దృష్టిలో ఉంచుకొని బ్యాంకాక్ చుట్టుప్రక్కల థాయిలాండ్ ఇతర నగరాలలో ఎన్నో గువ్వల ఫామ్‌లు నిర్మించబడ్డాయి. వాటిలో మధుర ధ్వని గల అందమైన, ఆకర్షణీయమైన డోవ్ పక్షుల సంతానోత్పత్తి ద్వారా వాటి సంఖ్య పెంచబడుతున్నది.

బ్యాంకాక్‌లో వేకువజామున లేదా తెల్ల వారాక గువ్వల సంగీత సభలు మొదలవుతాయి. ఆ సంగీత సభలలో ఒకదానికంటే మరొకటి ఎంతో మధురంగా గానం చేస్తుంటాయి. నిర్ణేతలు వాటికి ప్రైజులు ప్రకటిస్తుంటారు. గువ్వల ఫామ్‌లలో మామూలుగా ప్రాకృతిక సహజ వాతావరణం ఉండేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటారు. వలువైవులా పొదలు, చెట్లు, పూల మొక్కలు మొదలైనవి పెంచుతూ వాతావరణమంతా పచ్చపచ్చగా ఉండేలా చేస్తారు. ఈ పార్కులలో మధ్య పెద్ద పెద్ద జాలీలతో కూడిన పంజరాలు (గదులలో) నిర్మాస్తారు. వాటిలో పక్షుల జంటల్ని ఉంచుతారు. చుట్టుప్రక్కల ఎలాంటి ధ్వనులు (కార్లు మోటారుసైకిళ్ళు, రేడియోలు మొదలు వాటి ధ్వనులు) జరుగకుండా ఏర్పాటు చేస్తారు. సంతాన ఉత్పత్తి కోసం ఒక మధుర గాయక మగపక్షిని, మధుర గాయని ఆడపక్షిని జంటగా ఒక పంజరంలో ఉంచుతారు. ఈ కళాకారుల సంతానం కూడా శ్రేష్ఠమైన కళాకారులుగానే ఉంటుంది. ఒకవేళ గువ్వపిల్ల మంచి గాయని కాకపోతే దానిని అడవుల్లో వదులుతారు.

థాయ్‌లాండ్‌లో గాయక గువ్వలకున్నంత గౌరవం మరే పక్షులకు లేదు. గువ్వల ధర వాటి మధుర ధ్వనినిబట్టి పెరుగుతుంటుంది. ఒక్కొక్కప్పుడు వాటి ధర చాలా ఎక్కువగా ఉంటుంది. బ్యాంకాక్‌లో ఒక మధుర ధ్వని గువ్వ ధర సుమారు 10,000 బాటులు (సుమారు 13,000 రూపాయలు) ఉంటుంది. కొన్ని శ్రేష్ఠమైన గువ్వల ధర 25 మండి 30 వేల రూపాయలు కూడా ఉంటుంది. బ్రౌన్ గాయక అడవి పావురాల కంటే తెల్ల తదితర రంగుల గువ్వలు ఎంతో అందంగా ఉంటాయి. అయితే వాటి ధర 100 – 500 రూపాయల మధ్యనే ఉంటుంది. గువ్వల ఫార్ములాలో పుట్టిన వాటిని సింగపూర్, మలేషియా, ఇండోనేషియా ప్రదేశాలకు ఎగుమతులు చేస్తుంటారు.

మానవీయ సంగీత సభలకంటే ఈ పక్షుల సంగీత పోటీలు ఎంతో మనోరంజకాన్ని కలిగిస్తుంటాయి.

–శ్రీ కొండ

● చిన్నకథ

పయనం

– విజయకుమార్ రెడ్డి తుమ్మా

'నయీ ఢిల్లీసే సికింద్రాబాద్ కీ ఔర్ జానే వాలీ నం 2724 ఎ.పి.ఎక్స్‌ప్రెస్ కుచ్ హీ సమయ్ మే సికింద్రాబాద్ కీ ఔర్ రవాణా హోగీ అన్న ఎనౌన్స్‌మెంట్ విని ప్లాట్‌ఫారం మీదున్న హిగిన్ బాధమ్స్ బుక్‌స్టాల్‌లో మ్యాగజైన్లు కొంటున్న నేను త్వరత్వరగా మా కంపార్ట్‌మెంట్‌లోకి వచ్చి చేరాను.

"అబ్బ ఏంటండీ ఈ వెధవ బుక్స్. వుస్తకాలుంటే నా వైపు కన్నెత్తి కూడా చూడరు మీరు. ప్రయాణం అంతా బోర్ కొట్టి చావాలి నేను"అన్న శ్రీమతి మాటలూ పట్టించుకోకుండా చూట్టూ ఒకసారి పరికించి చూసాను. పెళ్లిళ్ల సీజన్ కావడంచేత నేమో ట్రైన్ విపరీతంగా రద్దీగా ఉంది. ఉన్న బెర్త్‌ల కంటే దాదావు రెండింతలు జనం కంపార్ట్‌మెంట్‌లో ఉన్నారు. అర్జెంటుగా హైదరాబాద్‌లో పనిబడడంతో రైల్వే హెడ్‌క్వార్టర్స్‌లో తెల్సిన మిత్రుని సాయంతో మా ఇద్దరికీ టికెట్స్ రిజర్వ్ చేయించాను. మా వరసంతా టి.క్యూ టికెట్స్. పక్కకి తిరిగి చూస్తే మా సీటు పక్కన ఓ ఛోటా రాజకీయ నాయకుడు. అతని ఖద్దరు బట్టలు, ఆకారాన్ని బట్టి ఊహించుకున్నాను. ఇంకా ఒక ఆరు గురు బహుశా అతని అనుచరవర్గం లోని వారనుకుంటా అందరికీ సీట్లు దొరక్కపోవడంతో, దొరికిన వాటిలోనే సర్దుకున్నారు.

ట్రైన్ బయల్దేరబోతున్నట్టు కూత వేసింది. సరిగ్గా అప్పుడే పరిగెత్తుకుంటూ వచ్చి మా కంపార్ట్‌మెంట్‌లోకి ఎక్కిందా అమ్మాయి. దాదావు పాతికేళ్ల వయస్సుండొచ్చు. జీన్స్ షర్టు వేసుకుని కళ్లజోడు పెట్టుకుంది. అత్యంత సాధారణమైన రూపం అయినా కట్టూ, బొట్టూ సిటీలో పుట్టి పెరిగినట్టు చెప్తున్నాయి.

సరిగ్గా మా బెర్త్‌ల దగ్గరకే వచ్చి సామాన్లు సర్ది చుట్టూ చూసింది. ఎక్కడా సూది మోపడానిక్కూడా స్థలం లేదు. ట్రైన్ కాస్తంత వేగం పుంజుకోవడంతో ఎక్కడి వాళ్లక్కడ సర్దుకున్నారు.

నా పేరు రేఖంటీ. ఆర్మీలో డాక్టరుగా పనిచేస్తున్నాను. డాక్టర్ అన్న పదాన్ని అందరూ వినాలని కావాలనే ఒత్తి పలుకుతూ అంది. ప్రస్తుతం ఢిల్లీలో ఓ కాన్ఫరెన్స్ అటెండ్ కావడానికి వచ్చాను. ఇంతలో మా అమ్మగారికి సీరియస్ అని టెలిగ్రామ్ రావడంతో హడావుడిగా బయల్దేరాను. ఈ సరికి అందరి తలలు ఆ అమ్మాయి వైపు తిరిగాయి. పక్కనే ఉన్న రాజకీయ నాయకుల వారికి తమ పలుకుబడిని అందరికీ చూపించే ఛాన్స్ వచ్చింది. "రిజర్వేషన్ ఉందా" కాస్తంత దర్పంగా అడిగారు రా.నా వారు. "లేదండీ హడావుడిలో టికెట్ కూడా కొన లేదు"కాస్తంత దీనంగా మొఖంపెట్టి అంది రేఖ.

ఇంతలోనే నాయకుల వారి వంది మాగధులు అందుకున్నారు. "ఏం భయంలేదు. సార్‌కి రైల్వేలో మస్తు పలుకుబడి ఉంది. ట్రైన్ సూపరింటెండెంట్‌కి చెప్పి ఇప్పుడే మీకు బర్త్ ఇప్పిస్తడు"అన్నారు. రా.నా.వారు మళ్లీ అందుకుని వంది మాగధుల్లో ఓ ఛోటా అనుచరుడితో "రేయ్ శ్రీను. నువ్వు సీట్లనించి లేసి ఆ అమ్మాయిని కూసోనియ్ " అరే నారాయ్ణ జర టి.యస్‌ని పిలువుర అని ఆఘమేఘాల మీద ఆర్డర్లు జారీ చేసి ఆ అమ్మాయితో నువ్వు కూసో అమ్మా" అని సీటు చూపించారు.

రా.నా.వారికి నిజంగానే కొద్దో గొప్పో పలుకుబడి ఉన్నట్టుంది. టి.యస్ అయితే వచ్చాడు గాని బెర్త్‌లు లేదంటూ చేతులెత్తేసాడు. "సార్ మిమ్మల్ని అందరినీ అడ్జస్ట్ చెయ్యలేక పోయిన ఇగ గీళ్లందరికీ యాడ్నుంచి తెచ్చేది బెర్తు అంటూ వెళ్లిపోయాడు.

సరేలే అమ్మా ఈ బెర్త్‌ల్లోనే అడ్జస్ట్ అయిదాం. అరేయ్. శ్రీను అగ్రాల దిగి ఈమెకు టికెట్ పట్టుకు రారా అని ఆర్డరువేసి ఇంతకీ ఏమన్న తిన్నరా లేదా అని ఎంక్వయిరీ చేసారు రా.నా.వారు. లేదండీ అని రేఖ బదులివ్వడంతో "శ్రీను గట్లనే ప్వాంట్రీకార్‌ల బిరియానీ ఆర్డర్ చెయ్‌రా"అని పురమాయించి ఆ అమ్మాయితో ముచ్చట్లలోకి దిగారు సదరు నాయక్కులవారు.

అరగంట గడిచిందో లేదో ఆ అమ్మాయిలో ఇంతకు ముందున్న దైన్యం పోయి అందరితో ఫ్రీగా మాట్లాడ్డం మొదలెట్టింది. "ఏం లీడర్లండీ మీరు మాలాంటి వారికి ఒక బెర్త్ కూడా ఇప్పించలేరు"అని నిష్ఠూరాలాడుతూ. ప్రస్తుతం దేశంలో ఉన్న అన్ని ఇష్యూస్ గురించి అనర్గళంగా ఉపన్యాసం దంచ



సాగింది. అప్పటికే ఆ అమ్మాయి కాస్త ఫాస్ట్ అని గ్రహించి అనుచరవర్గం ఆమెతో మాట్లాడడానికి సేవలు చేయడానికి ఉత్సాహం చూపించారు.

ట్రైన్ ఆగ్రా దాటింది. కంపార్ట్‌మెంట్‌లో అందరూ భోజనాలు కానించి నిద్రకుపక్కమించారు. తాను కూడ బిరియానీ లాగించి శ్రీనుతో "ఏమండీ మీ బెర్త్‌లో నేను సెటిల్ అయ్యాను. మరి నాకీ బెర్త్ ఇస్తారా లేదా అని కాస్తంత చనువు ప్రదర్శించడం మొదలు పెట్టింది. ఇవ్వడైతే పందుకోండి. పదూండింటికి చూద్దాం పొలిటీషియన్ స్టైల్లో అన్నాడు శ్రీను. అలా కుదర్దండీ. లేపితే ఇవ్వడే లేపెయ్యండి లేకపోతే తెల్లారేవరకూ లేపొద్దు"అంది. ఇరకాటంలో పడ్డ శ్రీను ఎక్కడ్నించొచ్చిందిరా ఈ తల నొప్పి అన్నట్టు మొఖం పెట్టి, ఇక తప్పక ఆఖరికి సరే అనాల్సొచ్చింది.

మరుసటిరోజు కూడా రేఖది అదే వరస అందరితో కల్పించుకుని మాట్లాడ్డం. అందరి మీదా అధికారం చెలాయించడం. ఆఖరుకి అనుచరవర్గంతో "మా ఇంటికి రండి. మీకు డ్రింక్ కూడా సర్వ్ చేస్తాను"అనేంత వరకు వచ్చింది. ఈ వరసంతా చూసిన నాయకుల వారు నీకు పాలిటిక్స్‌లో ఇంట్రస్ట్ ఉంటే చెప్పు చేరిపిస్తా" అని హడావుడిగా వాగ్దానం కూడా చేసారు.

ట్రైన్ సికిందాబాద్ చేరింది. "వెళ్లొస్తానండి"అందరితో చెప్పి తనని రిసీవ్ చేసుకోవడానికి వచ్చిన అమ్మాయి దగ్గరికి వెళ్లింది. మేం కూడా అక్కడే దిగి వాళ్లేం మాట్లాడుకుంటున్నారో వాకు వినాలనిపించింది.

ఏమే రేఖా ఎలా వచ్చావు. నా పెళ్లికి వస్తావో రావో అని తెగ ఆరాటపడిపోతున్నా. అయినా హడావుడిగా పెళ్లి కుదరడంతో నీకు టెలిగ్రామ్ ఇవ్వాల్సి వచ్చింది. ఇంతకీ నీ వర్సు ఉద్యోగం ఎలా ఉంది. ప్రశ్నల వర్షం కురిపించింది రిసీవ్ చేసుకోవడానికి వచ్చిన అమ్మాయి.

మనకి మాట్లాడ్డంకం రావాలి గాని అందరితోనూ పనులు చేయించుకోవచ్చు. ప్రయాణం ఎలా జరిగిందన్నావు కదూ. కాస్తంత కవ్వించినట్టు ప్లస్ కష్టాల్లో ఉన్నట్టు నటించి బెర్త్. ముప్పటలా ఫ్రీ మీల్స్ అండ్ రాజభోగాలు అనుభవించా. మనం ఆడవాళ్లం కావడం ప్రకృతి మనకు ప్రసాదించిన ఆయుధం. దాన్ని నేర్పుగా వాడడంలోనే ఉంది. తన తెలివంతా హితబోధ చేస్తున్నట్టుగా అంటున్న రేఖ మాటలకు ఔరా!ఎంతటి జాణ అని అనుకోకుండా ఉండలేకపోయాను.

హైకూ హైవే

గులాబీ పువ్వు... నీ నవ్వు
రెండూ ఒకటే
అందంగా ఉందని హత్తుకోబోతే
హృదయానికి గాయం

ఆమె పాడింది
ఎలకోయిల కూజితరాగాల
ఆనంద హేల
నేను పాడాను
వెదవ కాకి అరుపుల గోల

చంద్రుడు చాలా తెలుపుగా
ఉన్నాడు.. బహుశా
వైట్ పెయింట్ చేసుకున్నాడేమో

అశోక్